క్లుప్తంగా

ఎమ్మెల్సీకి అభినందన


బండ ప్రకాష్‌ను సన్మానిస్తున్న పట్నం మాణిక్యం

సంగారెడ్డి టౌన్‌: శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన బండ ప్రకాష్‌ను సంగారెడ్డి బీఆర్‌ఎస్‌ నాయకుడు పట్నం మాణిక్యం సన్మానించారు. ఆదివారం ప్రమాణ స్వీకార అనంతరం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

శాంతినగర్‌లో నగర సంకీర్తన


నగర సంకీర్తనలో పాల్గొన్న భక్తులు

జహీరాబాద్‌ టౌన్‌: పట్టణంలోని శాంతినగర్‌లో ఆదివారం నిర్వహించిన నగర సంకీర్తనకు భారీ స్పందన వచ్చింది. కొన్ని నెలల నుంచి జహీరాబాద్‌ పట్టణంలో నగర సంకీర్తనను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. శాంతినగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొనేందుకు తెల్లవారు జామున భక్తులు చేరుకుని భజనలు చేస్తూ కీర్తనలు ఆలపించారు. నిర్వాహకులు భక్తులకు అల్పాహారం అందించారు.

‘హమారా ప్రసాద్‌’ను అరెస్ట్‌ చేయాలి



ఫిర్యాదు చేస్తున్న నాయకులు

కొండాపూర్‌(సంగారెడ్డి): డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌ను తక్షణమే అరెస్టు చేయాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్‌ కమిటీ సభ్యుడు నాగయ్య డిమాండ్‌ చేశారు. ఆదివారం ఆయనపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ దళిత, ప్రజా సంఘాల నాయకులు కొండాపూర్‌లోని పోలీస్‌ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మనిషి అంబేడ్కర్‌ అని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రోళ్లరవి, సర్పంచ్‌లు రుక్మోద్దీన్‌, ప్రకాశ్‌, రాంచంద్రయ్య, సత్యానందం, సుధీర్‌కుమార్‌, ప్రేమానందం, సంతోష్‌కుమార్‌, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలానికి బయలుదేరిన శివ స్వాములు


శ్రీశైలంకి బయలుదేరిన శివదీక్ష స్వాములు

హత్నూర(సంగారెడ్డి): హత్నూర మండలంలోని పలు గ్రామాల శివదీక్ష స్వాములు జ్యోతిర్ముడితో శ్రీశైలానికి ఆదివారం బయలుదేరి వెళ్లారు. హత్నూర, వడ్డేపల్లి గ్రామాలలోని శివ దీక్ష స్వాములు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానం చేశారు.

ఆర్థిక సాయం

నారాయణఖేడ్‌: ఖేడ్‌ సొసైటీ సభ్యులు స్వర్గీయ లింగాగౌడ్‌ కుమార్తె వివాహానికి కేంద్ర ఫుడ్‌కార్పొరేషన్‌ సభ్యులు వగ్రాం శ్రీనివాస్‌గౌడ్‌ ఆదివారం ఆర్థిక సాయం చేశారు. నూతన బీరువా, ఇతర సామాగ్రిని అందజేసి నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు అంజాగౌడ్‌ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాపార్క్‌ధర్నాను విజయవంతం చేయండి

పటాన్‌చెరు టౌన్‌: 14న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై బీఎంఎస్‌ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్‌ వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని బీఎంఎస్‌ జిల్లా ఉపాధ్యక్షుడు విజయ్‌ కుమార్‌ పిలుపునిచ్చారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో విజయ్‌ మాట్లాడుతూ... అసంఘటిత రంగ కార్మికులందరికీ ఈఎస్‌ఐ, పీఎఫ్‌ సౌకర్యం కల్పించాలని, ప్రైవేట్‌ రవాణా వాహనాలకు ఇన్సూరెన్స్‌ రేటు 50శాతం తగ్గించాలన్నారు. కనీస వేతన జీవోను వెంటనే సవరించాలని కోరారు.

గుడికి విరాళం

జిన్నారం (పటాన్‌ చెరు): శివానగర్‌ గ్రామంలో మల్లికార్జున స్వామి ఆలయానికి రంగులు వేయటానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌ రెడ్డి రూ.85వేలు విరాళం ఇచ్చారు. జాతర ఏర్పాట్ల కోసం జెడ్పీ వైస్‌ చైర్మన్‌ కుంచాల ప్రభాకర్‌ రూ.10వేలు అందజేశారు. గుడిగ శివరాజ్‌, మల్లెల కృష్ణ, గుడిగ శ్రీనివాస్‌ పాల్గొన్నారు.

పత్తి.. పరేషాన్‌

- వ్యాపారస్తులను ఆశ్రయిస్తున్న రైతులు
- తూకాల్లో మోసం
- మార్కెట్‌ సౌకర్యం లేక ఇబ్బందులు


మునిపల్లిలోని పత్తి పంట

మునిపల్లి(అందోల్‌): పత్తి పంట దిగుబడి అంతంత మాత్రంగానే ఉందని రైతులు వాపోతున్నారు. ఆయా గ్రామాల్లో రైతులు పత్తిని అధిక మొత్తంలో సాగుచేశారు. పండించిన పత్తిని అమ్ముకునేందుకు మార్కెట్‌ సౌకర్యం లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇది ఆసరాగా చేసుకొని దళారులు అందిన కాడికి దోచుకుంటున్నారు. అనుకున్నంత ధర లేక పోవడంతో దిగుబడి కోసం పెట్టిన పెట్టుబడులు కూడా రాకపోవడంతో తాము అప్పుల ఊబిలో కూరుకుపోతున్నామని రైతులు చెబుతున్నారు. సీసీఐ ప్రారంభం కాకపోవడంతో పత్తిని ఎలా అమ్ముకోవాలో తెలియక రైతులు పరేషాన్‌ చెందుతున్నారు. పెట్టిన పెట్టుబడికి దిగుబడి రాక ఒకవైపు, పంటకు సరైన గిట్టుబాటు ధరలేక మరోవైపు రైతులు దిక్కుతోచని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. రైతుల పరిస్థితిని ఆసరగా చేసుకున్న వ్యాపారస్థులు పత్తిని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. పత్తిని రైతుల దగ్గర కొనుగోలు చేసిన వ్యాపారులు అధిక ధరకు విక్రయించి లాభలు పొందుతున్నారనే విమర్శలొస్తున్నాయి. పత్తిని తూకం వేయడంలో కూడా వ్యాపారస్థులు చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. తూనిక రాళ్లను వాడకుండా ఎత్తుకట్టిన బందరాళ్లను వాడుతుండడంతో రైతులు మరింతగా నష్టపోతున్నారనే విమర్శలు ఉన్నాయి. క్వింటాలుకు రూ.7,600 నుంచి 7,800వరకు కొనుగోలు చేస్తూ రూ.8,000 వేలకు పైగా వ్యాపారులు అమ్ముకుంటున్నారు.

మార్కెట్‌లో పత్తి ధరలు తగ్గాయని చెబుతూ వ్యాపారస్థులు రైతుల దగ్గర తక్కువ రేటుకు కొనుగోలు చేస్తూ అందినకాడికి దండుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారనే విమర్శలున్నాయి. పత్తిని ఎక్కువ రోజులు నిలువ చేస్తే బూజు పడుతుందని రైతులు వచ్చిన కాడికే చాలు అన్న రీతిలో ఉన్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

గిట్టుబాటు ధర కల్పించాలి



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి పంటకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలి. గిట్టుబాటు ధర లేకపోవడంతో పంట దిగుబడి కోసం పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి లేకపోగా అప్పుల ఊబిలో కూరుకుపోయే పరిస్థితి వచ్చింది.

బోయిని సంగయ్య, రైతు

అప్పులు పెరుగుతున్నాయి



పత్తిపంటకు విత్తనాలు నాటిన నాటి నుంచే పెట్టుబడి పెట్టినాం. ఎరువులు, పిచికారి మందులు ఎంత అవసరమో అంత వేసినా పత్తిపంట దిగుబడి రాలేదు. పంట దిగుబడి లేకపోవడంతో పత్తిపంట కోసం తెచ్చిన అప్పులు పెరిగి పోతున్నాయి.

లాదే మల్లేశం (ఎ)

దిగుబడిపై అవగాహన



పంట దిగుబడికి రైతులకు వ్యవసాయ అధికారులతో గ్రామాల్లో పర్యటించి అవగాహన కల్పించామన్నారు. విత్తనాలు నాటిన నాటి నుంచి పంట చెతికొచ్చే వరకు చీడపీడల నివారణ, వివిధ రకాల మందుల పిచికారి ఎలా చేయాలో రైతులకు అవగాహన కల్పించామన్నారు.

నర్సింగ్‌రావు, జిల్లా వ్యవసాయాధికారి

సేవాలాల్‌ జయంతి ఉత్సవాలకు విస్తృత ప్రచారం


ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ, గిరిజన నాయకులు

నారాయణఖేడ్‌: 15న సంత్‌ శ్రీసేవాలాల్‌ మహరాజ్‌ జయంతి ఉత్సవాలను అన్ని తండాల్లో ఘనంగా నిర్వహించాలంటూ జెడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్‌ నాయక్‌, సేవాలాల్‌ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్‌ చౌహాన్‌, లంబాడా హక్కుల పోరాటసమితి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రకాష్‌రాథోడ్‌ ఉత్సవకమిటీ సభ్యులతో కలిసి వేర్వేరుగా ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు తండాల్లో ఆదివారం పర్యటించి విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఖేడ్‌లో 14న బోనాలు, రథంపై సేవాలాల్‌ చిత్రపటంతో భారీ ఊరేగింపు నిర్వహించనున్నట్లు వివరించారు.

15న సెలవుదినంగాప్రకటించాలి

సంత్‌ శ్రీసేవాలాల్‌ మహరాజ్‌ జయంతి 15న సెలవుదినంగా ప్రకటించాలని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్‌ జిల్లా అధ్యక్షుడు జైపాల్‌నాయక్‌, మాజీ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్‌ అండ్‌ మానిటరింగ్‌ కమిటీ సభ్యులు రవీందర్‌నాయక్‌ డిమాండ్‌ చేశారు. ఆదివారం ఖేడ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో 15కోట్ల బంజార గిరిజనులకు సేవాలాల్‌ మహరాజ్‌ ఆరాధ్యదైవం అన్నారు. దేశంలో ఆయా కులమతాల గురువుల జయంతిలకు సెలవుదినంగా ప్రకటించినా ప్రభుత్వాలు సేవాలాల్‌కు మాత్రమే సెలవు ప్రకటించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే 15ను సెలవుదినంగా ప్రకటించాలని వారు కోరారు. గిరిజన విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఫూల్‌సింగ్‌ నాయక్‌, ఆయా సంఘాల బాధ్యులు లక్ష్మణ్‌నాయక్‌, సర్దార్‌ నాయక్‌, శివాజీనాయక్‌, గోపీనాయక్‌, గణేష్‌నాయక్‌, రాజునాయక్‌ పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ఆవిష్కరణ


హోమంలో పాల్గొన్న పీఠాధిపతులు, నాయకులు, తదితరులు

ఝరాసంగం(జహీరాబాద్‌): వీరశైవ జగద్గురువు రేణుక చార్య మహా స్వామి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం ఝరాసంగం హనుమాన్‌ మందిర్‌ ఆలయ ఆవరణలో వివిధ ఆశ్రమాల పీఠాధిపతులు రేణుక చార్య, నంది, ఈశ్వర విగ్రహ ప్రతిష్ఠను మంత్రోచ్ఛరణముల మధ్య కొనసాగింది. హోమం, పూర్ణాహుతి, మంగళహారతి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పీఠాధిపతులు సద్గురు సోమేశ్వర శివాచార్య స్వామి, వైరాగ్య శిఖామని అవధూత గిరి మహారాజ్‌, వీరేశ్వర శివాచార్య మహాస్వామి, రాచయ్య స్వామి, బసవ లింగ అవధూత గిరి మహారాజ్‌, శంకర లింగా చార్య స్వామి, సిద్ధయ్య స్వామి, సర్పంచ్‌ జగదీశ్వర్‌, కాంగ్రెస్‌ మండల అధ్యక్షుడు హన్మంత్‌రావు పాటిల్‌, కమిటీ అధ్యక్షుడు రుద్రయ్య స్వామి, నాయకులు సంతోష్‌ కుమార్‌ పాటిల్‌, గాలప్ప పాటిల్‌, శీను పాటిల్‌, మల్లయ్య స్వామి, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన


ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న నాయకులు

జోగిపేట(అందోల్‌): హౌసింగ్‌ బోర్డ్‌ కాలనీ వద్ద గల గంగమ్మ దేవాలయంలో ఆదివారం ధ్వజస్తంభ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. ఆలయంలో మత్స్యకారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జోగిపేట మాజీ మార్కెట్‌ చైర్మన్‌ డిబి నాగభూషణం, పట్టణ మత్స్య పరిశ్రమ సహకార సంఘం అధ్యక్షుడు నాగరాజు, సంఘం సభ్యులు జోగయ్య, జలగరి యాదగిరి, శ్రీనివాస్‌, వెంకటేశం, నాగులపల్లి దశరథ్‌, దానయ్య, శ్రీను, సంతోష్‌, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

సైబర్‌ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి


మాట్లాడుతున్న నర్సాపూర్‌ ఎస్‌ఐ శివకుమార్‌

నర్సాపూర్‌: సైబర్‌ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ శివకుమార్‌ ప్రజలను కోరారు. ఆయన నర్సాపూర్‌ ఎస్‌ఐగా శనివారం బాధ్యతలు తీసుకొని ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ... ప్రజల సహకారంతో నేరాలు అదుపు చేస్తామని అన్నారు. కాగా ఇటీవల సైబర్‌ నేరాలు పెరిగాయన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్‌ చేసి మీ వ్యక్తిగత సమాచారం, ఓటీపీ, ఆధార్‌ నంబర్లు, బ్యాంకు ఖాతా నంబర్లు అడిగితే ఎవరికీ చెప్పవద్దని ప్రజలకు సూచించారు. సైబర్‌ నేరాల బారిన పడిన వ్యక్తులు 1930 లేదా 100 నంబర్లకు ఫోన్‌ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. కాగా నేరాల పరిశోధనలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగ పడుతాయని, ప్రతీ గ్రామంలో వాటిని ఏర్పాటు చేసేందుకు ప్రజలు తమతో సహకరించాలన్నారు. కాగా పట్టణంలో మరో 25 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేశామని వివరించారు. రోడ్డు ప్రమాదాలు నివారించే దిశగా చర్యలు తీసుకుంటామని, అందులో భాగంగా వాహనదారులు రోడ్డుపై నిర్దేశించిన వేగం కన్న ఎక్కువ వేగంగా వాహనాలు నడుపరాదని చెప్పారు. నర్సాపూర్‌ మీదుగా ఉన్న జాతీయ రహదారిపై స్పీడ్‌ గన్స్‌ ఏర్పాటు చేసి, వాటి ఆధారంగా నిర్దేశించిన వేగాన్ని అతిక్రమించిన వాహనాలను గుర్తించి జరిమానా విధిస్తామని హెచ్చరించారు. చోరీలు అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కొనసాగుతున్న ‘ఉపాధి’ పనులు

పెద్దశంకరంపేట(మెదక్‌): మండలంలోని ఆయా గ్రామాల్లో ఉపాధిహామీ పనులు కొనసాగుతున్నాయి. ఆయా గ్రామాల్లో కట్టు కాల్వలతో పాటు చెరువులో పూడికతీత పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రఫీఖ్‌ ఉన్నీసా సూచించారు. సకాలంలో పనులు పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఎఫ్‌ఏలు కూలీల హాజరు వివరాలను యాప్‌లో అప్‌లోడ్‌ చేయాలని సూచించారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు


ఎమ్మెల్యేతో మండల నాయకులు

మునిపల్లి(అందోల్‌): అందోల్‌ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్‌ను మునిపల్లి మండలంలోని బీఆర్‌ఎస్‌ నాయకులు కలిశారు. ఆదివారం ఓ వివాహంలో మునిపల్లి నాయకులు కలిశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ నాయకులు శశికుమార్‌, కుత్బోద్దీన్‌, ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెళ్లికి సాయం


భవానీకి నగదు అందచేస్తున్న ముదిరాజ్‌ సంఘం నాయకులు

జహీరాబాద్‌ టౌన్‌: నిరుపేద ఆడపడుచు పెళ్లికి ముదిరాజ్‌ సంఘం నాయకులు ఆర్థిక సాయం చేశారు. గొటిగార్‌పల్లికి చెందిన జి.భవానీ పెళ్లికి ఆదుకోవాలని ముదిరాజ్‌ సంఘం నాయకులను తల్లి లక్ష్మీ కోరింది. దీంతో స్పందించిన నాయకులు అంజయ్య, బరూర్‌ దత్తాత్రిలు బెడ్‌, బీరువా, పుస్తెలు, కాళ్లమెట్టలతో పాటు కొంత నగదు ఆదివారం అందచేశారు. ఈ కార్యక్రమంలో రమేష్‌, విఠల్‌, వెంకట్‌, మల్లేశ్‌, అశోక్‌, రాజు, రవిలు పాల్గొన్నారు.

ఐదుగురికి కోవిడ్‌ టెస్టులు

పటాన్‌చెరు టౌన్‌: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. ఆదివారం ఐదుగురికి కోవిడ్‌ టెస్టులు నిర్వహించగా అందులో అందరికీ నెగెటివ్‌ వచ్చినట్లు వైద్యసిబ్బంది మనోహర్‌ తెలిపారు.

పేదలకు అండగా ఉంటా

శివ్వంపేట(నర్సాపూర్‌): పేద కుటుంబాలకు వివిధ అవసరాల కోసం అండగా ఉంటానని జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా అన్నారు. మండలంలోని తిమ్మాపూర్‌ గ్రామానికి చెందిన వెంచర్ల రాములు, ఎల్లప్ప గారి లింగం అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఆదివారం బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించి, రూ. 5 వేల నగదుతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ అనుష, ఉప సర్పంచ్‌ సంధ్య, బీఆర్‌ఎస్‌ నాయకులు అంజగౌడ్‌, లక్ష్మణ్‌యాదవ్‌, వెంకటేష్‌ తదితరులు ఉన్నారు.

కార్మికులకు సబ్బులు పంపిణీ


నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్న దృశ్యం

కౌడిపల్లి(నర్సాపూర్‌): వెల్మకన్న గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులకు ఆదివారం ఇన్‌చార్జ్‌ సర్పంచ్‌ కాజీపేట రాజేందర్‌ సబ్బులు, బెల్లం, కొబ్బరినూనె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజేందర్‌ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉండాలని, నెలకు సరిపడ వస్తువులను పంపిణీ చేసినట్లు తెలిపారు.

ఘనంగా శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణం


శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణంలో భక్తులు

జహీరాబాద్‌ టౌన్‌: పట్టణంలోని పస్తాపూర్‌ మహీంద్ర కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఆదివారం స్వామి వారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. తిరుమల నుంచి వచ్చిన దేవ బ్రాహ్మణులచే నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాలు ఈ నెల 14 వరకు కొనసాగనున్నాయి. 13న స్వామి వారి ఉత్సవ మూర్తుల ఊరేగింపు ఆలయం నుంచి జహీరాబాద్‌ పట్టణం గుండా కొనసాగుతుంది. 14న పూర్ణహుతి, చక్రస్నానం, ద్వాదశ ప్రదక్షిణలు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతి రోజు ఉదయం, సాయంత్రం భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, కార్యదర్శి రాజేష్‌, ఉపాధ్యక్షుడు సంగారెడ్డి, సభ్యులు జీఎస్‌ నాయుడు, ఉమామహేశ్వర్‌రావు, రమణమూర్తి, బాగేశ్వర్‌, నాగేశ్వర్‌ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం


మాట్లాడుతున్న రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే

సదాశివపేట(సంగారెడ్డి): ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సంగారెడ్డి నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి రాజేశ్వర్‌రావుదేశ్‌పాండే పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని గంజి హనుమాన్‌ మందిరం అవరణతోపాటు పట్టణంలోని శ్రీరాంనగర్‌ కాలనీలో పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్‌ ఆధ్వర్యంలో ప్రజాగోస బీజేపీ భరోసా స్ట్రీట్‌ కార్నర్‌ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ నీళ్ల, నియామకాల కోసం ఏర్పడిన తెలంగాణాలో ఏ ఒక్కటి కూడా 8 ఏళ్ల బీఆర్‌ఎస్‌ పాలనలో నేరవేరలేదన్నారు. స్వార్థపూరిత రాజకీయాలకోసమే బీఆర్‌ఎస్‌ను ఏర్పాటు చేశారని, కేంద్రం నుంచి గ్రామాల అభివృద్ధికి మంజూరు చేసిన నిధులు సర్పంచుల ఖాతాల నుంచి డిజిటల్‌ సంతకాల ద్వారా కాజేశారన్నారు. డబుల్‌ బెడ్రూం ఇళ్లు నిర్మించి ప్రజలకు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని అధికారంలోకొచ్చిన తరువాత నిరుద్యోగ భృతి విషయమే పక్కన పెట్టారని ఆయన గుర్తు చేశారు.

నరేంద్రమోదీ ప్రభుత్వం దేశ ప్రతిష్టలు ప్రపంచవ్యాప్తంగా పెంపొందించి యువతకు అనేక రంగాల్లో స్వయం ఉపాధికల్పన కల్పించిన విషయాన్ని మర్చిపోవద్దన్నారు. నేటి యువతరానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాణిక్‌రావు, నాగరాజు, పోలవెంకటేశం, శ్రీకాంత్‌రాజ్‌, గుబ్బ సంతోష్‌, అశోక్‌స్వామి, శ్రీశైలం, కావలి సంగమేశ్వర్‌, వీరేశం, రవి, గొర్రెల శివలింగం, నర్సింలు, ఆకాష్‌, ప్రవీణ్‌, సుధాకర్‌, పవన్‌, నవీన్‌కుమార్‌, దుర్గాప్రసాద్‌, శివకుమార్‌గౌడ్‌, ఆడివప్ప, వెంకటేశం, మహేశ్‌, రాజేశ్‌, జగత్‌కృష్ణ, ప్రవీణ్‌, చాపల మహేశ్‌, సందీప్‌గౌడ్‌ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌ మందిరంలో పడిపూజ


హనుమాన్‌ మందిరంలో శివ మహాపడిపూజ చేస్తున్న గురుస్వామి శ్రీనివాస్‌ దంపతులు

సదాశివపేట(సంగారెడ్డి): పట్టణంలోని లోపలికోట హనుమాన్‌ మందిరంలో ఆదివారం గురుస్వాములు నాగారం శ్రీనివాస్‌, పోల సతీష్‌లు శివ మహాపడిపూజ ఘనంగ నిర్వహించారు. ఎడ్లబజార్‌ బసవేశ్వర మందిరం పూజారి బస్వరాజ్‌ స్వామి ఆధ్వర్యంలో జరిగింది. భక్తిపాటలు, భజనలతో లోపలికోట హనుమాన్‌ మందిరం శివనామస్మరణతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పంచనింగాల హనుమాన్‌, తంగడపల్లి మల్లేశం, పోల సంగమేశ్వర్‌, మిన్‌పురిలింగం, కోట రాజేష్‌, నాగుల నరేష్‌, దోమ మహేష్‌, నల్లరాజు, శివస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

చింతా ప్రభాకర్‌ కోలుకోవాలని పూజలు


పూజలు చేసిన అయ్యప్ప సేవా సమితి సభ్యులు

సదాశివపేట(సంగారెడ్డి): బీఆర్‌ఎస్‌ జిల్లా అధ్యక్షుడు చేనేత అభివృద్ధి సంస్థ కార్పొరేషన్‌ చైర్మన్‌ చింతా ప్రభాకర్‌ అనారోగ్యంతో చికిత్స పొందుతున్నందునా త్వరగా కోలుకోవాలని ఆదివారం అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్పకు పూజలు చేశారు. పట్టణంలోని అయ్యప్ప మందిరంలో చింతా ప్రభాకర్‌ కోలుకోవాలని అయ్యప్పస్వామికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌ చింతా గోపాల్‌, కౌన్సిలర్‌ చౌదరి ప్రకాష్‌, బీఆర్‌ఎస్‌ పట్టణ యువత అధ్యక్షుడు బిట్ల ప్రేమ్‌కుమార్‌, అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు ఓదెల ప్రభుగుప్త, ఉపాధ్యక్షుడు సుధాకర్‌గౌడ్‌, రవీందర్‌గుప్త, వెంకటేశంగుప్త, అమ్రాది రాచన్న, గురుస్వాములు జయరాములుగౌడ్‌, గొనేశంకర్‌, కృష్ణమనాయుడు, మురళిగౌడ్‌, పిల్లిగుండ్ల సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్‌ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో భక్తుల పూజలు


నల్లపోచమ్మదేవి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

కౌడిపల్లి(నర్సాపూర్‌): మండలంలోని తునికి శ్రీనల్లపోచమ్మదేవి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం ఆలయం ఈఓ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు శివప్ప, రాజేష్‌ అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించి పూజలు చేశారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే భక్తులు అమ్మవారికి బోనాలు తీయడంతో పాటు ఒడిబియ్యం పోసి, మొక్కులు తీర్చుకున్నారు. డప్పుచప్పుళ్లు, శివసత్తుల పూనకాలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. పలువురు భక్తులు అమ్మవారికి తలనీలాలు సమర్పించి, వారి వాహనాలకు పూజలు చేశారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ జూనియర్‌ అసిస్టెంట్‌ వెంకట్‌రెడ్డి సిబ్బంది తదితరులు ఏర్పాట్లు చేశారు.

చిలప్‌చెడ్‌(నర్సాపూర్‌): చాముండేశ్వరీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించామని ఆలయ అర్చకుడు ప్రభాకర్‌శర్మ తెలిపారు. ఆదివారం మండలంలోని చిట్కుల్‌ శివారులో మంజీరా తీరాన వెలసిన చాముండేశ్వరీ అమ్మవారికి ప్రీతికరమైన కుంకుమార్చన చేసి, ప్రత్యేక పూజలు చేశామన్నారు.

నచ్చిన క్రీడల్లో యువత రాణించాలి


క్రీడలను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా

శివ్వంపేట(నర్సాపూర్‌): విద్యార్థులు, యువకులు వారికి నచ్చిన క్రీడల్లో రాణించాలని జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లింగోజిగూడ గ్రామంలో నర్సాపూర్‌ నియోజకవర్గ స్థాయి వాలీబాల్‌ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందన్నారు. ప్రస్తుతం యువకులు సెల్‌ఫోన్‌ పోజులో పడి విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారని, అలా కాకుండా వారికి నచ్చిన రంగాన్ని ఎంచుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ రవినాయక్‌, బీఆర్‌ఎస్‌ నాయకులు బండారి గంగాధర్‌, చింత స్వామి, సతీష్‌ తదితరులు ఉన్నారు.